కథ




# ఎదుగుదల

విశాలి

అమ్మ భోజనానికి రమ్మని అంటే ఆలోచనలకు కామా పెట్టి సరే పదా అన్నా.

'చింటు, మున్ని మీరూ రండి అంది అమ్మ.

'నో నాన్నమ్మ మేము టి.వి. చూస్తూ హాలులోనే తింటాము' అన్నారు. వాళ్ళు అలాగే అని వాళ్లకి నాకు అన్నము వడ్డించింది అమ్మ.

నా ఆలోచన అంతా మా వూరిలో వున్న పొలాల మీదే.

అక్కడ నాకు నాలుగు ఎకరాలు వున్నాయి. నాన్నగారు పోయే నాటికి పది వుండేవి అందులో ఆరు అమ్మేసి ఇక్కడె రెండు ప్లాట్లు కొన్నాను. మిగిలినవి మా బాబాయి కొడుకు చూస్తున్నాడు. ఇప్పుడు ఆ నాలుగు ఎకరాలు అమ్మేసి ఇంకో అపార్ట్‌మెంటు కొందామని అనుకుంటున్నాను.

పోయినేడాది వాడు డబ్బులు పట్టుకొచ్చినప్పుడు చూసాను బానే వున్నాడు కాస్త వళ్ళూ చేసాడు. మా పొలాల మీద వచ్చేది బానే తింటునట్లు అనిపించింది. 'నా బట్టలు సద్దుకున్నాను రా. ఎన్ని గంటలకన్నావు మన ప్రయాణం' అంటూ వచ్చింది అమ్మ.

'రాత్రి పదింటికి అమ్మా' అన్నా.

ఏదో చెప్పబోయింది... కాని అంతలోనే ఆగిపోయింది.

రాత్రి ఎనిమిదిన్నర అయ్యింది ఇంకా మా ఆవిడ ఆఫీసునుండి రాలేదు. అమ్మ అన్నము తిని, వంటిల్లు సర్ది, మా ఆవిడకి భోజనం టేబిల్ పైన పెట్టింది. కిటికీలోనుంచి మా అపార్ట్‌మెంట్లో వున్న చెట్టునే చూస్తూ వున్నాను... ఎదగలేక

ఎదగాలనుకుంటున్నట్లుగా... ఇంకా... ఆ చెట్టు నాతో ఏదో చెప్పాలనుకుంటోందా అనిపిస్తుంది... అదే మా ఆవిడతో అంటే 'చెట్టు చెప్పాలనుకోవడం ఏమిటీ, మీ పిచ్చి కాకపోతే' అని అనేసింది.

## విశ్వసుందరి ఐశ్వర్యరాయ్

సాధారణ పెప్సీ ప్రకటనలో కనిపించటంతో పాటు ప్రపంచంలోనే సుందరిగా నటిగా పేరు పొందటం ఐశ్వర్య కెరీర్‌లో అసాధారణ విజయం. ఆమెకు వచ్చిన అవార్డులు, నామినేషన్‌లు సినీ పరిశ్రమలో మరెవ్వరికీ రాలేదు.

ఆమె ఏదో కృత్రిమంగా నటిస్తుందని గొప్ప దర్శకుడు చెబితే తప్ప సరిగ్గా నటించదనే విమర్శలు ఉన్నా బాలీవుడ్‌లో ఆమెదే శక్తివంతమైన హవా అన్నది సత్యం.



ముఖ్యంగా ఆమె చూపులు ఆమెకు విశ్వ ఖ్యాతిని ఆర్జించి పెట్టాయి. అనే ఫారిన్ బ్రాండ్‌లు ఆమె దర్శనంతో వెలుగులోకి వచ్చాయి. ఆమె కవర్‌పేజీ ఫోటోతో వెలువడని విదేశీ పత్రిక లేదు.

ఆమె అందంలో శక్తివంతమైన ఆకర్షణ ఉంది.

మేము బయలుదేరే ముందు మా ఆవిడ వచ్చింది వస్తూనే నాతో 'అక్కడి పనులు త్వరగా ముగించుకొనే హడావిడిలో తక్కువ ధరకు అమ్మకండి... రెండు రోజులు వుండవలసి వస్తే వుండి మరీ అమ్మేసి రండి' అని చెప్పింది. అలాగే అని బయలుదేరాము....

✿ ✿ ✿

రైలుదిగి టాక్సీ పట్టుకొని ఆ పల్లెటూరు చేరాము. నేను ఈ వూరు వచ్చీ పన్నెండేళ్లు అయ్యింది. అమ్మ కళ్ళలో ఏదో తెలియని మెరుపు. నాకు ఎందుకో ఆ వూరు వెల్లడం అంతగా ఇష్టం లేదు. మా బాబయ్య వాళ్ల ఇంటికి చేరుకున్నాము. పిన్ని, బాబయ్య హడావిడిగా వచ్చారు. పిన్ని మా పెట్టెలు సామానులు తీసుకొని 'ప్రయాణం బాగా జరిగిందా' అని అడిగింది.

బాగా జరగకపోతే మేము వచ్చే వారిమా అని అనుకొని 'ఆ బానే జరిగింది ఆనందులేడా' అని అడిగా

'లేదు రా అలా పొలానికి వెళ్లాడు. వాళ్లావిడ ఇదిగో నువ్వు చూడలేదు కదూ అంటు ఆవిడ కోమలిని చూపించింది.

'ఈ అమ్మాయినేనా మనవాడు అనాథ శరణాలయం నుండి తెచ్చి పెళ్లి చేసుకున్నది' అని అన్నా, అమ్మ నా వైపు కొంచం కోపంగా చూసింది కాని ఆ చూపులు నేను పట్టించు కోలేదు... అందరము లోపలికి వెళ్ళాము. స్నానాలు అయ్యాయి నేను పేపరు చదువు కుంటు కూర్చున్నాను. అమ్మవాళ్లతో పాటు కబుర్లు చెప్తూ లోపల వుంది. ఇంతలో ఆనందు వచ్చాడు రాగానే అమ్మ కాళ్లకి దండం పెడుతూ బాగున్నావా పెద్దమ్మ అని పలకరించాడు నా దగ్గరకు వచ్చి అన్నయ్యా బాగున్నావా అని అన్నాడు.

'ఆ బాగున్నాను...'

పదండి భోజనానికి వెల్దాము అని పిన్ని అంటే అందరము ఒకేసారి వంటింటిలోకి వెళ్ళాము.

మేము వచ్చామనేమొ రెండు కూరలు, పప్పు, పులుసు, పచ్చడి చేసారు. బాబయ్య నోట్లో అన్నము పెడుతోంది ఆనంద్ భార్య... బాబయ్యకి కిందటేడాది పక్షపాతం వచ్చిందట, ఆయన భోజనము అయ్యాక ఆ అమ్మాయి తింది. ఎందుకో ఆ ఇంట్లో వుండాలని అనిపించడం లేదు రోగిష్టివాళ్ళ మధ్యలో భోజనాలు అయ్యాక పేపరు చదువుతూ పెరట్లో వేపచెట్టు కింద పడుకున్నాను. (ఇంట్లో ఆ రోగిష్టి వాళ్ల మధ్యలో వుండబుద్ధి కాక.) ఫాను లేకుండ నేను ఇంత సేపు వున్నది లేదు కాని వీళ్ల ఇంటికి వచ్చాక ఫాను లేకుండ ఎలా వున్నానో 'పైకి చూస్తే గుబురుగా పెరిగిన వేపచెట్టు... ఆ చెట్టు చూస్తే ఏదో చెప్పాలనుకుంటుందా అనిపిస్తుంది.... అన్ని వైపులా విస్తరించి బాగా ఎదిగిన చెట్టు... దాని కిందా ఆరు మంచాలు వేసుకొని పడు కోవచ్చు... ఇంతకీ ఈ చెట్టు ఏమి అనాలను కుంటోందో అని ఆలోచిస్తూ... ఎప్పుడు పడుకున్నానో నాకే తెలీయదు.

సాయంత్రంఆనందు 'అన్నయ్యా అలా పొలానికి వెల్దామా' అని అంటే పద అంటూ నేను బయలు దేరాన అక్కడ చూసాను. ఆహా ఎంత అందంగా వుంది పచ్చనితోట, చుట్టూరా కొబ్బరి చెట్లు, మధ్య మధ్యలో మామిడి చెట్లు అక్కడక్కడ పనస, బత్తాయి, పోక చెట్లు నందనవనంలా వుంది. మాటలు ఎలా మొదలెట్టాలో తెలియటం లేదు కాబోలు ఆనందుకి 'అన్నయ్య మీరు ఈ పొలము అమ్మాలని అనుకుంటున్నారని పెద్దమ్మ చెప్పింది,...' ఇంకా వాడు ఏదో చెప్పబోతోంటే నేనే చెప్పేసా 'అవును అమ్మెటమే మంచిది అని అనుకుంటున్నాను. దీని అవసరము మాకు లేదు. మేము ఇక్కడకు ఇంక రాము. ఈ డబ్బులు పెడితే సిటీలో మంచి ప్లాటు వస్తుంది. అందుకే అమ్మేద్దామని అనుకుంటున్నాము ( మా పొలాలు అమ్మితే వీడికి తినటానికి ఇంక ఏమి ఉంటుంది అందుకు అమ్మటం వాడికి ఇష్టము లేదు. నేను అమ్మేస్తాను అనిచెప్పగానె షాకుతగిలి వుంటుంది వీడికి...) అయితే ధర మీరే చెప్పండి నేను కొనుక్కోవాలనుకుంటున్నాను' అన్నాడు. ఒక్కసారి వులిక్కిపడి వాడివైపు చూసాను, నా చూపులు అడిగిన ప్రశ్నకి జవాబుగా 'అన్నయ్యా, నేను డిగ్రీ తప్పినప్పుడు అందరూ నన్ను ఎందుకూ పనికి రాని వాడనుకున్నారు అప్పుడు నాకు

జీవితం మీద అసహ్యం వేసింది. కాని ఆ టైంలో నాకు రాధ పరిచయం అయ్యింది. తను ఒక అనాధశరణా లయంలో పెరిగింది. కాని మంచి సంస్కార వంతురాలు. జీవితానికి అర్థము చెప్పింది. అప్పటి నుండి ఊరిలో అందరికి ఉపయోగ పడుతూ వున్నాను. నీకు తెలుసు ఈ వూరిలో పిల్లలు దూరముగావున్న తల్లిదండ్రులు చాలా మంది వున్నారు. మొదట వాళ్లకి తలలో నాలుకలా వున్నాను వారికి కొంచం నమ్మకం కుదిరాక వాళ్ళు వాళ్ళ పొలాలు నా చేతిలో పెట్టారు. ప్రస్తుతానికి మన వూరిలో యాభయి ఎకరాలు నేనే చేస్తున్నాను. అదీ కాక పది ఆవులను కొన్నాను బ్యాంకులో లోను పెట్టి. వాటితో పాల వ్యాపారం, అదీ కాక ధాన్యము కొని నిల్వ చేసి అమ్మటం, కొబ్బరికాయల వ్యాపారం, ఈ పొలాలలోనే కూరగాయలు కూడా పండిస్తూ మనకి... అడిగినవారికి ఇవ్వగా ఇంకా మిగిలినవి సంతలో అమ్మితే బానే ధర వస్తోంది. ఇంకా చిన్నా చితక వ్యాపారాలు చేస్త వరవాలేదు అందరి నమ్మకము వమ్ము చెయ్యకుండా ఇలా వచ్చాను. పోయిన ఏడాదే రెండు ఎకరాలు కొన్నాను...' వాడు చెప్తోనే వున్నాడు నేను నన్ను మరచి వింటూనే వున్నాను... 'పద అన్నయ్యా చీకటి పడుతోంది ఇంటికి వెళ్దాము'. ఇద్దరము ఇంటిదారి పట్టాము.... అబ్బా రోజు ఆనందు ఇంత దూరము నడుస్తాడా అంటే దగ్గర దగ్గర పది కిలోమీటర్లే... ఇంత శారీరకశ్రమ వుంటుండగా ఎన్ని తినైనా అరిగించుకోవచ్చు... నాకు నలభై రెండేళ్లు కాని బి.పి.తో ఏమీ తినలేను, పొద్దుటె వాకింగ్‌కి వెళ్దామను కుంటూనే... వాయిదా వేస్తూ వచ్చాను...

రాత్రి భోజనాలకి కూర్చుంటుండగా ఆనంద్ పిల్లలు 'అన్నపూర్ణే సదా పూర్ణే శంకర ప్రాణవల్లభే...' అంటూ దైవ ప్రార్థన చేసి అన్నము కళ్లకు అద్దుకొని తింటూ వుంటె చాలా ఆశ్చర్యం వేసింది.

మా పిల్లలు ఏ రోజు ఇంత బుద్ధిగా కూర్చుని భోజనము చెయ్యలేదు కదా !! బాగా అలసిపోయానేమో,పైగా వంటలురుచిగా వుండ దంతో కడుపునిండా తిన్నాను. సాయంత్రము నుండి వీళ్ళను ఇంకో వైపు నుండి చూస్తున్నానా అని అనిపించింది.

ఆనందు భార్య చాలా వినయంతో వుంటోంది. రాత్రి పడుకునే ముందర పిన్నికి, బాబయ్యకి మందులు ఇచ్చి వెళ్ళబోతోంటే నేను అడిగాను 'ఈ ఇంటెడు చాకిరి చాలదన్నట్లు ఇంకా వీళ్ళ సేవ కూడానా నీకు అని' అందుకు ఆ అమ్మాయి 'నాకు అమ్మ, నాన్నా ఎలా వుంటారో తెలీదు, అత్తయ్య అమ్మకన్నా ఎక్కువగా నన్ను చూసుకుంటున్నారు. వాళ్లను సేవించే అవకాశము వాళ్లు నాకు ఇచ్చారు. నేను వాళ్లకి ఏదో చేస్తున్నాను అని అనుకోవటం లేదు. వాళ్లే నాకూ ఈ అవకాశము ఇచ్చారు పుణ్యము సంపాదించుకోవడానికి అంతకన్నా ఇంకేమి కావాలి. నా పిల్లలకు నేను పరోక్షంగా నేర్పుతోన్న పాఠాలు ఇవే కదండీ. పెద్దవారిని ఎలా చూసు కోవాలో అనీ...' అని అనేసి పిల్లల్ని పడుకో పెట్టడానికి వెళ్లింది.

ఇంట్లో వుంచుకోవడమే వాళ్లని ఉద్ధరిస్తున్నామనుకుంటున్న మాలాంటి వాళ్ళు వీళ్ళని చూసి చాలా నేర్చుకోవాలేమో. ఏరోజూ అమ్మని సరిగ్గా పలకరించని నా భార్య... అమ్మ కన్నా సంపాదిస్తోన్న భార్యే ఎక్కువ అనుకునే నాలాంటివాడూ, నానమ్మ అంటే ఇంకో పనిమనిషి అనుకునే నా పిల్లలూ...

ఎక్కడో అధఃపాతాళంలో వున్నామా అనిపించింది.

పోయిన ఏడాది ఆనందు మా ఇంటికి వస్తే నేను, నా భార్య వీడిపట్ల ప్రవర్తించిన తీరు తలచుకుంటె చాలా సిగ్గుగా అనిపించింది. చదువు లేదని నా భార్యా నేను వీడిని చాలా చిన్నచూపు చూసాము. ఛీ ! మనుష్యులమేనా...

ఆలోచనలకి ఆనకట్ట కడుతూ అమ్మ వచ్చి 'ఏరా ఇంకా నిద్ర పోలేదా, ఏంటి ఏదైనా ఆలోచిస్తున్నావా' అని అడిగింది.

'లేదమ్మా మన పొలాలు అమ్మదలచు కోలేదు. సెలవలకు పిల్లల్ని తీసుకుని రావాలను కుంటున్నా వాళ్లకి కూడా ఈ పల్లెటూరి వాతా వరణం అలవాటు అవుతుంది కదా...' అంటూ అమ్మ చేతులు పట్టుకున్నాను. ఎన్ని ఏళ్లు అయ్యింది అమ్మని ముట్టుకొని... అప్రయత్నంగా కళ్లల్లో నీళ్లు వచ్చాయి...

'నాకు తెలుసురా నువ్వు మీ నాన్నగారి గుర్తుగా వున్న పొలాన్ని అమ్మలేవని. సరే రాత్రి బాగా పొద్దుపోయింది పడుకో...' అంటూ అమ్మ కళ్లు తుడుచుకుంటూ వెళ్లింది...

అమ్మ కళ్ళలో నీళ్ళు.

ఆ నీళ్ళలో మెరుపు.

ఆ మెరుపులో ఆనందం కనపడ్డాయి.

ఆ రాత్రి నాకు అర్థం అయింది. మా ఇంటి ఆవరణలో వున్నా ఆ చెట్టు నాతో ఏమి అనాలనుకుంటోందో అని...

ఎదగాలని వున్నా ఎదగలేని పరిస్థితి, కాంక్రీటు జంగిల్‌లో ఎటూ పెరగలేని స్థితి నా ఆలోచనలలాగా...

ఐతే,ఇక్కడ వున్న వేపచెట్టు ఆనందులా అన్ని వైపులా విస్తరించి హాయిగా ఎదుగు తోంది... తన పంచన వున్నవారికి నీడను ఇస్తోంది.


ఫోన్ : 2822359

గౌతమ శ్రీనివాస ఆయుర్వేదాశ్రమం

డా॥ డి. కోదండ రామాచార్యులు, L.I.M.,
రిజిస్టర్డ్ నెం. 14006

డా॥ డి. ఆర్. శ్రీనివాస్, B.A.M.S.,
రిజిస్టర్డ్ నెం. 20065




తోటలో హాస్పటల్
వణుకూరు - 521 155
(పెనమలూరు మండలం - కృష్ణాజిల్లా )

సమస్త దీర్ఘ, తరుణ వ్యాధులకు శాస్త్రీయమైన ఆయుర్వేద వైద్య చికిత్స చేయడం...
మందులు స్వానుభవంతో తయారు చేసి ఇవ్వడం ప్రత్యేకత.